


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 23 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## ముగ్గురు మంత్రుల సాక్షిగా జిల్లాలో

# రైతుల నిలువు దోపిడీ..

- ఆధిపత్యం కోసమే ముగ్గురు మంత్రరుల ఆరాటం
- భట్టీ.. బాండ్ పేపర్ హామీలు ఒట్టివేనా..?
- అక్రమ కేసులు పెడితే వడ్డీతో సహా చెల్లిస్తాం
- ధాన్యం బోనస్ హామీలు బోగస్ అయ్యాయి
- పత్తి, మిర్చి, వరి రైతులకు తప్పని నష్టాలు
- ఏడాదిలో అన్నిపంటలకు సగంమేర తగ్గిన ధరలు
- ఖమ్మం మార్కెట్ లో దళారుల రాజ్యం
- మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ వడ్ల ధరపై లేదు
- ఖమ్మం జిల్లా పర్యటనలో హరీశ్‌రావు ధ్వజం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా రైతులకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు పైచేయి సాధించే పనిలో ఆ మంత్రులు నిమగ్నమై ఉన్నారని ఎద్దేవా చేశారు. రైతులకు మద్దతు ధర ఎందుకు దక్కడం లేదనే విషయాన్ని ఏఒక్కరోజూ తెలుసుకునే తీరిక ఆ ముగ్గురు మంత్రులకు లేకుండా పోయిందని విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని పత్తి యార్డును మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డులో మిగతా 2లో..



5

## కోటి దీపోత్సవంలో డిప్యూటీ సీఎం దంపతులు

## టీఆర్ఆర్ ఆస్పత్రిని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు.. 4



## నవంబర్ 24న మధిరలో ప్రజాపాలన విజయోత్సవాలు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు 4




## ముగ్గురు మంత్రుల సాక్షిగా జిల్లాలో

# రైతుల నిలువు దోపిడీ..





(మొదటిపేజీ తరువాయి..)

మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. వరి ధాన్యం విషయంలో సన్నాలకు బోనస్ ఇస్తామని ఇవ్వకుండా నేడు మోసం చేస్తున్నారని విమర్శించారు.ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే నేటివరకు 19 వేల మెట్రిక్ టన్నులే కొనుగోళ్లు జరిగాయని, నేటివరకు జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ ఇవ్వలేదని మండిపడ్డారు. సన్నాలు కొనేందుకు కొర్రీలు పెట్టడంతో రైతులు ప్రైవేట్‌లోనే అమ్ముకుంటున్నారని, దీంతో ఆంధ్రా దళారులకు కలిసి వచ్చిందని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కి, రైతులను అపహాస్యం చేసిందని విమర్శించారు. అకాల వర్షాల వల్ల పత్తి పంట వరద పాలైందని, వరదల నుంచి కాపాడుకున్న పంటకు సైతం మార్కెట్లో గిట్టుబాటు ధర రావడం లేదని తెలిపారు. ఎకరానికి పది క్వింటాళ్లకు పైన రావాల్సిన దిగుబడి సగం కూడా రావడం లేదని, పండిన పంటకు క్వింటాల్ రూ.6 వేల నుంచి రూ.6,500 మాత్రమే పలుకుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. 25 లక్షల టన్నుల పత్తి కొంటామని చెప్పిన ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలు చేసిందని, చివరికి లక్ష మెట్రిక్ టన్నులు సైతం కొనలేదని హరీశ్‌రావు విమర్శించారు. రైతు పంట పూర్తిగా దళారుల పాలయ్యిందని ధ్వజమెత్తారు. ఒకవైపు దిగుబడి రాక, మరోవైపు పెట్టుబడి సాయం అందక, మద్దతు ధర దొరకక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతసేపు ప్రతిపక్షాలను ఇబ్బందులను గురిచేయడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. రైతులకు రుణమాఫీ చేయలేదు, రైతుబంధు ఇవ్వలేదు, కౌలు రైతులను ఆదుకోలేదు, వ్యవసాయ కూలీలను విస్మరించారని, పంటలకు బీమా అని చెప్పి అది కూడా చేయలేదని మండిపడ్డారు. ఖమ్మం మార్కెట్లో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలని, పత్తి రైతుకు కూడా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నిరుడు ఇదే ఖమ్మం మార్కెట్లో పత్తి క్వింటాల్ రూ.11 వేలు పలికితే ప్రస్తుతం రూ.6,500కు మించడం లేదు. నిరుడు మిర్చిపంట క్వింటాల్ రూ.22 వేలు వరకు పలికితే ఈ ఏడాది రూ.13 వేలకు మించి పలకడం లేదు. దీన్నిబట్టే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు జరుగుతున్న అన్యాయం తెలుస్తున్నది. అధికారులు కొర్రీలు పెట్టి అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారు. ఫలితంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలకు, కమిషనర్ మాటలకు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభం కాక, గన్నీ బ్యాగులు లేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని, అన్ని పంటల ధరలు పడిపోతుండడం బాధ కలిగిస్తున్నదని తెలిపారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదని హరీశ్‌రావు హెచ్చరించారు. రైతులపై ప్రేమ ఉంటే చెప్పిన 10 రకాల పంటలకు క్వింటాల్ రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు చంద్రావతి, కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, గొలుసు శ్రీనివాసయాదవ్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బొమ్మెర రాంమూర్తి, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం దుమ్ముగూడెం మండల 9వ మహాసభ

- హాజరుకానున్న రాష్ట్ర నాయకులు
- ఎరుపు మయంగా మహాసభ ప్రాంగణం ముస్తాబు




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 22 :** ఉద్యమాల పురిటిగడ్డ దుమ్ముగూడెం మండల సిపిఎం పార్టీ 9వ మహాసభలు దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో అమరజీవి సిపిఎం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నగర్ సోయం వీరాస్వామి ప్రాంగణంలో శనివారం జరగనున్నాయి. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు, మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్, కొలగాని బ్రహ్మచారిలు హాజరుకానున్నారు. భద్రాచలం డివిజన్ లో నియోజకవర్గంలో బలమైన నాయకత్వం బలమైన కేడర్ గ్రామస్థాయిలో బలమైన ప్రజాబలం కలిగిన సిపిఎం పార్టీ మండల మహాసభల పార్టీ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా జరపడానికి ఏర్పాటు చేసింది. గత మహాసభ 2022 నవంబర్ 21 న జరగగా మూడు సంవత్సరములు అనంతరం శనివారం ఈ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో గత మహాసభ నుండి ప్రస్తుత మహాసభ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమాలను పోరాటాలను పార్టీ పెరుగుదల తరుగుదల, మండల కార్యదర్శి, మండల కమిటీ సభ్యుల, పై కమిటీల పనిపై సమీక్షించి భవిష్యత్తు కార్యక్రమాలను నిర్దేశించుకోవడంతోపాటు మండల నూతన పార్టీ కమిటీ, కార్యదర్శి ని ఎన్నుకోనున్నట్లు ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య తెలిపారు. సిపిఎం పార్టీకి మండల స్థాయిలో అత్యున్నత మహాసభ కావడంతో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మాసభ ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా ముస్తాబ్ చేశారు. దుమ్ముగూడెంలో మహాసభలకు హాజరయ్యే నాయకులకు ప్రతినిధులకు స్వాగతం తెలుపుతూ ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు. సిపిఎం పార్టీ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిల ఫోటోలతోపాటు భద్రాచలం డివిజన్లో పార్టీ నిర్మాతలైన అమర జీవులు బండారు చందర్రావు యలమంచి సీతారామయ్య మాజీ ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి సున్నం రాజయ్యల ఫోటోలతో ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. రోడ్డుకి ఇరువైపులా, మహాసభ ప్రాంగణం పరిసర ప్రాంతాలను ఎర్రజెండాలతో ఎరుపుమయం చేశారు. మహాసభ ప్రారంభ సూచికంగా మహాసభ వేదిక ప్రాంగణంలో పార్టీ పతాక ఆవిష్కరణతో మహాసభలు ప్రారంభం కానుండగా గత మహాసభ నుండి ప్రస్తుత మహాసభ మధ్యకాలంలో మరణించిన పార్టీ నాయకులు సభ్యులు ప్రజా సంఘాల నాయకులకు నివాళులర్పించి మహాసభను ప్రారంభించనుండగా ముఖ్యఅతిథిగా హాజరైయ్యే రాష్ట్ర కమిటీ నాయకులు దేశ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు భవిష్యత్తు పార్టీ పోరాటాలపై దిశా నిర్దేశం చేయనున్నారు.

## బీటీ రోడ్డు మంజూరు చెయ్యండి...

### సభ్యురాలు రేణుకా చౌదరికి వినతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తుమ్మలపల్లి నుండి కొణిజర్ల పోవు రహదారికి బీటీ రోడ్డు నిర్మించాలని కేంద్ర మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కి మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ మాజీ సర్పంచ్ కట్ల సత్యం డాక్టర్ గడల శ్రీనివాసరావు కమతం నాగేశ్వరరావు లు కలిసి శుక్రవారం వారికి వినత పత్రాన అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మలపల్లి నుండి కొనిజర్ల పోవడానికి రహదారి బాగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఐదు కిలోమీటర్లు ఈ రహదారికి బీటీ రోడ్డు నిర్మించడం వల్ల తుమ్మలపెల్లి బోడే తండా అన్నవరం గణేశ్వరం ధన బండ గ్రామాల ప్రజలకు అనునిత్యం ఉపయోగపడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఈ రోడ్డు కు బీటీ రోడ్డు నిర్మించడం చాలా ఉపయోగమని తుమ్మలపల్లి కమ్యూనిటీ హాల్ నుండి అంగన్వాడి స్కూల్ వరకు సిసి రోడ్లు ఐదు



లక్షలు నిధులు మంజూరు చేయాలని కిన్నెర నాగేశ్వరరావు ఇంటి నుండి జడ్పీ హైస్కూల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని వారు వినతి పత్రం ద్వారా రేణుక చౌదరిని కోరారు.

# తప్పుడు కేసులు పెడితే వదిలిపెట్టం



- పెంట్యాల పుల్లయ్య పై కేసులు దుర్మార్గపు చర్య
- భట్టి బాండ్ పేపర్ హామీలు ఏవి..?
- ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాకు ఒరిగిందేంది..?
- చింతకాని మండల పర్యటనలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు ధ్వజం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ కార్యకర్తలపై అన్యాయంగా, అక్రమంగా పోలీసులు కేసులు పెడితే వడ్డీతో సహా చెల్లిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. మూసీ కంటే ముఖ్యమంత్రి నోరే మురుగు కంపు కొడుతున్నదని ధ్వజమెత్తారు. అదానీని అరెస్టు చేయాలని ఢిల్లీలో రాహుల్‌గాంధీ అంటుంటే..



రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్‌రెడ్డి కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు చేయించుకుంటున్నారని విమర్శించారు. పొరుగున ఏపీ మాదిరిగా.. పెంచిన పింఛన్లను బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షుడిపై అక్రమ కేసులు బనాయించి ఆయనను జైలుపాలు చేయడం దారుణమని హరీశ్‌రావు విమర్శించారు. భట్టి విక్రమార్క విద్యుత్తు శాఖకు మంత్రియి ఉండి కూడా ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మృతిచెందిన రైతు కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదని విమర్శించారు. పైగా, ఆ రైతుకు అండగా నిలిచిన వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. భద్రాద్రి రాముడిపై ఒట్టేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. చివరికి రుణమాఫీ కూడా చేయలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరులో భూవివాదంలో ఆత్మహత్య చేసుకున్న బోజడ్ల ప్రభాకర్‌రావు కుటుంబాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని, లచ్చగూడెంలో విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతో మృతిచెందిన గూని ప్రసాద్ కుటుంబాన్ని హరీశ్‌రావు ఇతర నేతలకు కలిసి పరామర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రావడం కోసం దేవుళ్లపై ఒట్లేసిన ఆయన.. అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్‌పై తిట్ల దండకం మొదలు పట్టారని దుయ్యబట్టారు. సీఎం పేరు రేవంత్‌రెడ్డి కాదని, సంక్షేమ పథకాల ఎగవేతల రెడ్డి అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా చేస్తున్నడు. మద్యం అమ్మకాలు పెరగకుంటే సీఎం చాలా బాధపడుతున్నారు. అమ్మకాలు లేనిచోట సదరు అధికారులకు సీఎం మెమోలు జారీ



చేయించడం హాస్యాస్పదం. ఈ విధంగానే రాష్ట్రవ్యాప్తంగా 35 మంది ఎక్సైజ్ అధికారులకు నోటీసులు జారీఅయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డికి మద్యం అమ్మకాల మీద ఉన్న శ్రద్ధ.. పంటల గిట్టుబాటు ధరలపై లేకపోయింది. ఇక నుంచి స్థానికంగానే ఉంటానని, హామీలన్నీ అమలు చేస్తానని బాండ్ పేపర్‌పై రాసిచ్చిన ఈ ప్రాంత ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. వాటన్నింటినీ అమలు చేశారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. పాలకుడు పాపం చేస్తే ప్రజలకు అరిష్టమని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ఏడాది పాలనలో ఈ పాలకులు ఆత్మ విమర్శ చేసుకొని తమ తప్పులను ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపైనా పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పనిచేయాలి. అలాకాకుండా ఒక పార్టీకి లోబడి పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. అయినప్పటికీ వారు తీరు మార్చుకోకుంటే ఆంధ్రాలో పోలీసులకు పట్టిన గతే.. ఇక్కడా పడుతుందని మాజీ మంత్రి హరీష్ రూ హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అన్నీ తుస్సుమన్నాయి. కల్యాణలక్ష్మి కింద ఒక్కో వధువుకు అందజేసే రూ.లక్షతోపాటు తులం బంగారం కూడా ఇస్తామన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఆరు లక్షల మంది ఆడబిడ్డల వివాహాలు జరిగినందున వారందరికీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఈ 11 నెలలకు కలిపి రూ.27,500 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని హరీష్ రావు తెలిపారు. 'మార్పు మార్పు' అంటే ఏదో జరుగుతుందని మోసపోయాం. తీరా కాంగ్రెస్ వచ్చినంక గోస పడుతున్నం. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండె. ఆనాడు ఇంత కష్టం రాలేదు.. అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో



ఉన్న రైతులు, ఖమ్మం నగరవాసులు హరీశ్‌రావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పత్తియార్డులో రైతులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఏకరువు పెట్టారు. పంటల సాగు, ప్రభుత్వ పథకాల తీరుపైన హరీశ్‌రావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమకు జరుగుతున్న తీరును



హరీశ్‌రావుకు చెప్పుకోసాగారు. కేసీఆర్ ఇచ్చే సాయంకంటే డబుల్ ఇస్తామంటే తాము మోసపోయామని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. ఇటీవల వరదలకు నష్టపోయిన సారథినగర్, దానవాయిగూడెం వాసులు సైతం బీఆర్ఎస్ నేతలను కలిసి తమకు నేటివరకు వరద సాయం అందలేదని వాపోయారు. మార్కెట్లో రెల్లుడు మహిళా కార్మికులు సైతం హరీశ్‌రావుకు తమ బాధలు చెప్పుకున్నారు. తులం బంగారం, మహాలక్ష్మి పేరుతో రూ.2,500 ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు అందడం లేదని వాపోయారు. వారి బాధలు వింటూ వారి వివరాలను హరీశ్‌రావు పుస్తకంలో నోట్ చేసుకున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని రైతులకు భరోసా ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు.



## నవంబర్ 24న మధిరలో ప్రజాపాలన విజయోత్సవాలు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



మధిర ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయో త్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమా లను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందు లో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం అలేఖ్య సారథ్యంలో మధిర ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 24న మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 6.00 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమా నికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ మంత్రులు తన్నీరు, గంగులతో కలిసి టీఆర్ఆర్ ఆస్పత్రి సందర్శించిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు,గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# టీఆర్ఆర్ ఆస్పత్రిని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు..







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (ఎంపీ)తదితర ప్రముఖు లతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు, గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ హాస్పిటల్ దినదినం అభివృద్ధి చెంది ఉచిత పేద ప్రజల కు సేవలు చేసి ఖమ్మంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఈ సందర్భంగా వారు మనసారా డాక్టర్ గాని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ కుమార్ వంగాల వెంకట్ మాజీ కౌన్సిలర్ చేతి కృష్ణ కృష్ణా నాయక్ బాబా అమాలి మేస్త్రిరి k.రమేష్ హాస్పటల్ సిబ్బంది రవీందర్ గుత్తి నవీన్ నల్ల మోతు కోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ నిర్వాహకులకు స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దు...

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ బాధ్యులు మాజీ ప్రెసిడెంట్ డివిఎన్ శరత్ కుమార్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజులు మాట్లాడు తూ ఈనెల 17వ తారీఖున కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకులు బి.కృష్ణారెడ్డి , ఏ.శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సీ ఎస్టీ కుల వివక్షత , జాతి వైషమ్యాలు , మత విద్వేషాలను రెచ్చగొట్టుతూ దళితులను %ు% గిరిజనులు అంటరాని వారిగా చూస్తూ అలాగే ముస్లిం మైనారిటీల మనోభావాలను కించపరుస్తూ అపార్ట్మెంట్ లలో కిరాయిలకు ఇళ్ళు ఇవ్వకూడదని నిబంధన చేశారు . ఈ విషయం సాంఘిక మాధ్యమం ద్వారా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . ఆయా కమిటీ నిర్వాహకులు అపార్ట్మెంట్ ఉంటున్నటువంటి ఎస్సీ ఎస్టీ వారిని దౌర్జన్యంగా ఇళ్ళు ఖాళీ చేయించారు . నాలుగు సంవత్సరాలుగా 101 ప్లాట్ లో కిరాయికి ఉంటున్న మాదిగ కమ్యూనిటీకి చెందిన తోటపల్లి నాగరాజు దివ్యాంగుడును దౌర్జన్యంగా అతి కిరాతికంగా ఇల్లు ఖాళీ చేపించారు. 405 ప్లాట్ లో ఉంటున్న గిరిజన లంబాడి కులం కు చెందిన శరత్ నాయక్ పై కమిటీ సభ్యుడు కె.నాగార్జున మా నిర్ణయాలను ప్రశ్నిస్తావా ? ఎంత ధైర్యం నీకు..... అంటూ, దౌర్జన్యంగా దాడికి చేసి గాయపరిచారు. అదేవిధంగా 102 ప్లాట్‌లో నివాసం ఉంటున్న దళిత కులానికి చెందిన బి.నరసింహా అనే ఒక ఏ ఆర్ కానిస్టేబుల్ ను బెదిరించి అతని పార్కింగ్ ప్లేసును దరిపల్లి కోటయ్య అనే మరొక సభ్యుడు తో కబ్జా చేశారు. ఎవరైనా ఎస్సీ , ఎస్టీ , ముస్లిం మైనార్టీ వాళ్లు అపార్ట్మెంట్లో ఇళ్ళు కిరాయి అడిగితే ఇంటి ఓనర్లు ఇవ్వడానికి సిద్ధపడ్డా కమిటీ నిర్వాహకులు అడ్డు తగులుతున్నారు అని అన్నారు . ఇట్టి విషయమై స్థానిక ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకుల పైన కుల సంఘాలు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది . రూరల్ పోలీస్ వారు తేది 18/11/24న బి. కృష్ణారెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. అతనికి స్టేషన్ బెయిల్ కాకుండా రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి వారి పై కేసు నమోదు అయిన తర్వాత కూడా బయట ధైర్యంగా తిరుగుతూ ఉంటే సమాజం పై చెడు ప్రభావము పడుతుందని అన్నారు. ఇటువంటి వ్యక్తుల ఆలోచనలు సభ్యసమాజానికి ప్రమాదం. కుల వివక్షత జాతి వైషమ్యాలు మత విద్వేషాలను ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వారిపై ఇన్వెస్టిగేషన్ జరిపించాలని కోరారు. అపార్ట్మెంట్లో ఉంటున్న మరికొందరు ఏ. శ్రీనివాస్ , దరిపల్లి కోటయ్య, లక్కినేని అనురాధ , ఏడు కొండలు, కే. నాగార్జున లపై కేసు నమోదు చేయాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్ , ప్రధాన కార్యదర్శి రవిచంద్ర చోహన్ , తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు భూక్య లచ్చ నాయక్ , తెలంగాణ స్టేట్ అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ నారమళ్ళ, గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎరుకల సంఘం నాయకులు పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నేతల పరామర్శ





చింతకాని, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వా డ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులు ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూర ులో ఆత్మహత్య చేసుకున్న రైతు పోజడ్ల ప్రభాకర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దివంగత రైతు ప్రభాకర్ నివాసానికి శుక్రవారం మధ్యాహ్నం వెళ్లి తల్లిదండ్రులు పెద్ద వీరభద్రయ్య,ఇంద్రమ్మ,భార్య అనురాధ, కుమారుడు వేదవ్యాస్,శ్రీజలను పరామర్శించి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాలకోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, రాకేష్ రెడ్డి,బచ్చు విజయ్ కుమార్,పగడాల నాగరాజు, గోసుల శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

## కోటి దీపోత్సవంలో డిప్యూటీ సీఎం దంపతులు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

భక్తి టీవీ ఆధ్వర్యంలో జరుగుతున్నకోటి దీపోత్సవంలో సతీ సమేతంగా పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోటి దీపోత్సవంలో లింగేశ్వరునికి అభిషేకం చేసిన డిప్యూటీ సీఎం దంపతులు తదనంతరం మధురై మీనాక్షి అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.రాజేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ప్రతి ఏటా కోటి దీపోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తున్న రచన టెలివిజన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ నరేంద్ర చౌదరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అభినందనలు తెలిపారు.

## మాలల సింహాగర్జనను విజయవంతం చేయండి

- ఐఎమ్ఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్



చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ మాలల సింహగర్జన పోస్టర్ రిలీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎమ్ ఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ జింకానా ( పరేడ్ ) గ్రౌండ్ లో జరిగే మాలల సింహాగర్జన బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాలలపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని మాలల ఆస్తిత్వాన్ని కాపాడుకోవాలి అని ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కొర్లపాటి చిరంజీవి మండల అధ్యక్షుడు దామల్ల రవి మండల నాయకులు పట్టేటి గోపయ్య గంటెల కిరణ్ పణితి యోహాను పాల్గొన్నారు.

# రైతు గూని ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



చింతకాని, కెరటం న్యూస్

ఇటీవల కరెంటు షాక్‌తో మృతి చెందిన రైతు గూని ప్రసాద్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తదితర ముఖ్య నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గూని ప్రసాద్ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తదితర నేతలు భరోసా ఇచ్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో మాజీ మంత్రులు హరీష్ రావు పాల్గొన్నారు. హాజరైన మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఉన్నారు. ప్రొద్దుటూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని ప్రభాకర్ తండ్రికి భరోసా ఇచ్చిన హరీష్ రావు.. ప్రొద్దుటూరు గ్రామంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆహ్వానించారు.

**హరీష్ రావుకు మంగళహారతులు పట్టిన మహిళలు..**

అక్రమ కేసులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య కుటుంబానికి హరీష్ రావు పరామర్శించారు. పెంట్యాల పుల్లయ్య పై పలు కేసులు బనాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్ని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఖండించారు. ఖమ్మం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ... మార్పు తెస్తామని ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను మాయం చేసిన మార్పు తెచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఖమ్మం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు కాంగ్రెస్ వారి పాలనలో ఏం కోల్పోయారని అడుగుతున్నాడని, కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు పోయిందని, బతుకమ్మ చీరలు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషియన్ కిట్, బీసీ, దళిత, మైనార్టీ బంధు ఆగిపోయాయన్నారు. ఇదే కాంగ్రెస్ వచ్చాక వచ్చిన మార్పు అని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు మహాలక్ష్మి రూ.2,500, తులం బంగారం, ఆరుగ్యారెంటీ పథకాల హామీలు అమలు కాలేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి బాండు పేపర్ రాసిచ్చి ఖమ్మం వాసులను మోసం చేశాడన్నారు. మహాలక్ష్మి పథకం రూ.2500పథకం కింద 11నెలలుగా 27,500 రూపాయలను కాంగ్రెస ప్రభుత్వం ఒక్కో మహిళకు బకాయి పడిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఈ 11 నెలల్లో 6 లక్షల పెళ్లిళ్ల జరిగాయని, అంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 6 లక్షల తులాల బంగారం తెలంగాణ ఆడబిడ్డలకు బాకీ పడిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు ఏడాదిలోపునే అనుకుంటున్నారని, మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ ఉచిత బస్సు తప్ప అంతా తుస్సు అన్నారు. ఉచిత బస్సు పెట్టి బస్సుల ట్రిప్పులను తగ్గించి మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అందరి దేవుళ్లపై ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి దేవుళ్లను, రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. సీఎం రేవంత్ తీరు అయితే ఒట్లు, లేకపోతే తిట్లు పనిచేసేది తక్కువ, మాటలెక్కువని ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తే కేసులుపెడుతున్నారన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అదానీ వద్ద 100 కోట్లు తెచ్చుకున్నాడని, లోపలికెళ్ళి వేరే.. బయటకెళ్లి వేరే విరాళాలు ఇచ్చాడని దీనిపై విచారణ చేసి సీఎంను అరెస్టు చేయాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేదించి అక్రమ కేసులు పెడితే మేం అధికారంలోకి వచ్చాక మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు అమలు చేసేదాక బీఆర్ఎస్ వదిలిపెట్టబోదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో మార్పులు చోటు చేసుకున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇవ్వకుండా మార్పు తీసుకువచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి నెలా అక్కాచెల్లెళ్లకు రూ. 2500 ఇస్తామని చెప్పి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇవ్వలేదని, దాంతో వారికి ప్రభుత్వం రూ. 27,500 బాకీ పడ్డారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులతో కలిసి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు





చింతకాని, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరులో జరిగిన బీఆర్ఎస్ మీటింగులో పాల్గొన్నారు.ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యపై పోలీసులు అక్రమ కేసు బనాయించి జైలుకు పంపిన విషయం తెలిసిందే.ఆయన్ను,అదే ఊరు నివాసి దివంగత ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శుక్రవారం ప్రొద్దుటూరును సందర్శించారు.ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్యక్షతన బీఆర్ఎస్ సభ జరిగింది.ఈ సభలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని తూర్పారబట్టారు.పుల్లయ్య,ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ ఎల్లవేళలా కొండంత అండగా ఉంటుందని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. అంతకుముందు ప్రొద్దుటూరు చేరుకున్న హరీష్ రావు,అజయ్ కుమార్, కమలాకర్, రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య తదితర ప్రముఖులకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

# వరద బాధితులకు నష్టపరిహారం 16,500 చెల్లించాలి...

**సిపిఎం నేత భూక్య శ్రీనివాసరావు డిమాండ్.**

19,20

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

30 డివిజన్లో అభినవ్ స్కూల్ నుండి సుందరయ్య నగర్ మండేపూడి ఈశ్వరరావు (రాము కిరాణం షాప్) వరకు సిసి రోడ్డుని పూర్తిచేయాలని అలాగే వరద ముంపును గురైన బాధితులకు నష్టపరిహారం 16,500 బ్యాంకులలో పడని వారికి వెంటనే బ్యాంకు ఖాతాలో వేయాలని అన్నారు. ఈరోజు సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మునిసిపల్ కమిషనర్ శ్రీ అభిషేక్ అగస్త్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో సుందరయ్య నగర్ లో పంపింగ్ వెల్ రోడ్డు ఆటో స్టాండ్ అభినవ స్కూల్ నుండి స్ట్రైట్ గా ఎర్ర రమేష్ గారి ఇల్లు దాటిన తర్వాత మండేపూడి ఈశ్వర్ గారి ఇల్లు రాము కిరాణా షాపు వరకు సిసి రోడ్డును పూర్తి చేయాలని సీసీ రోడ్డు ని పూర్తిగా వేయకుండా తగ్గించాలని చూస్తున్నారని విషయం సిపిఎం పార్టీ బృందం తెలుసుకోనగా సిపిఎం పార్టీ 30 డివిజన్ బృందం ఈరోజు కమిషనర్ గారిని కలిసి ఇట్టి సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. అలాగే గొల్లపాడు కెనాల్ ఒక కాలువ కోసం సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు



ఇంటిపక్కనుండి గొల్లపాడు అండర్ డ్రైను కోసం ఇదివరకు ఉన్న సిసి రోడ్డుని పగలగొట్టడం జరిగింది. కేవలం డ్రైను మందమే రోడ్డును వేశారు. అలా చేయడం వలన వాహనాలు వెళ్ళటానికి ఇబ్బంది కరంగా ఉంది అలాగే ఆ గోళ్లపాడు కెనాల్ ఇరువైపులా సీసీ రోడ్డుని నిర్మించాలని కోరడం జరిగింది. తరువాత ఆగస్టులో 31 వ తారీఖున సెప్టెంబర్ ఒకటవ తారీఖున వచ్చిన వర్షాలకు ఖమ్మం మున్నేరు వరద ఉప్పొంగి ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో ఖమ్మం కాలువొడ్డు నుండి పంపింగ్ వెల్ రోడ్డు పెద్దమ్మ గుడి తల్లి సుందరయ్య నగర్ ఏరియాలలో నీళ్లు ఇండ్లలోకి చేరి బట్టలు బియ్యం సామాన్లు పుస్తకాలు ఫ్రిజ్లు వాషింగ్ మిషన్లు మంచాలు సోఫాలు అలాగే దారబంధాలు తలుపులు కిటికీలు ఇంటికి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూలిపోయి సుమారు 5 లక్షల రూపాయలకు నష్టం వాటిల్లింది కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పలు ప్రాంతాలలో పర్యటించి సమీక్షించి తక్షణ ఆర్థిక సహాయం కింద కేవలం 16,500 రూపాయలను నష్టపోయిన వారికి బ్యాంకు ఖాతాలలో వేస్తామని చెప్పి కలెక్టర్ గారి కి జీవోలు జారీ చేయడం జరిగింది. ఇప్పటికీ మూడు నెలలు కావస్తున్న ఇంకా వరద సహాయం అందని వారు చాలామంది ఉన్నారు వారికి వెంటనే వారి బ్యాంకు ఖాతాలలో నష్టపరిహారాన్ని వేయాలని కమిషన ర్ గారిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ రెండు విషయాలపై కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే దానికి సంబంధిత అధికారులను ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ హిమామ్, శీలం వీరబాబు, సారంగి పాపారావు, హెచ్ పేరయ్య, పంది స్వామి, ఆంగోతు లక్ష్మణ్, భారత్ కళ్యాణి, సూర మల్లమ్మ, పిట్టల పద్మ, చల్లా బద్ర, ఆబోతు శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులు వేము గంగరాజు సేవలు అభినందనీయం

**సత్తుపల్లి ఆర్ టీ సీ మహిళా డియం రాజ్యలక్ష్మి**

**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధి పెద్దకోరుకొండి గ్రామంలో దివ్యాంగు లందరికీ ఉచితంగా బస్సు పాసులను ప్రతి సంవత్సరం అందజేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్యులు గంగరాజు మాతృమూర్తులు అయినటువంటి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకుల ఆధ్వర్యంలో వేము గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులుగా ఒక వైపున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ రోగికి తన వంతు ప్రాణం పోస్తూ, మరో వైపు తన సొంత గ్రామంలో ప్రజలకు సేవలందిందంలో మంచి ముద్ర వేసుకున్న మన అందరి వారు అయినటు వంటి వేము గంగరాజు .ఇటువంటి వైదులు ప్రస్తుతం






మన అందరి హృదయాల్లో నిలిచిన మహ నీయులు ఆయనే మన ఆత్మీయులు మన కుటుంబంలో పెద్ద కుమారులు గంగరాజు అని ముమ్మాటికీ చెప్పక తప్పదు.అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించ వచ్చునని ఆమె అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాసులను అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పెద్ద కోరుకొండ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా తీసుకుని వెళ్లారు. దివ్యాంగుల అందరికీ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి వారి తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు లకు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేము రత్తమ్మ ఇస్సాకులు కుటుంబం లో ఉన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ, వేము మరియదాసు, బెజవాడ అలివేలు , గ్రామ ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభకు తరలిరండి...

- **డిసెంబర్ 1న వేలాదిమంది తరలి రావాలి...**
- **పల్లా రాజశేఖర్ పిలుపు**



**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి**

డిసెంబరు ఒకటో తేదీన హైదరాబాదులో జరిగే మాల మహా నాడు మీటింగ్ కు వేలాది మంది తరలి రావాలని ఇండియన్ మాల లాయర్ల యూనియన్ నాయకులు, హైకోర్ట్ న్యాయవాది పల్లా రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మిట్టపల్లి గ్రామంలో మాలల మీటింగ్ లో జిల్లా నుండి టీం, ఐఎంఎల్ ఏ పల్లా రాజశేఖర్, జంగం లక్ష్మణ్ రావు, మర్రి ప్రకాష్, సాల్మన్ రాజ్ తదితరులతో గ్రామస్తులు యువత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాలల ఆత్మగౌరవ సభను వేలాదిగా తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమం ఉబ్బన కృష్ణ(పవన్), తుమ్మకొమ్మ శ్రీనివాస రావు (దత్తు), బూరుగు నాగేష్, కనపర్తి యాకోబు, పానెం పుల్లయ్య, దేవరాజు, యూత్ సభ్యులు, దితరులు పాల్గొన్నారు.



## మాలల ఆత్మగౌరవ సభకు తరలిరండి..

- డిసెంబర్ 1న వేలాదిమంది తరలి రావాలి...
- పల్లా రాజశేఖర్ పిలుపు

**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి**

డిసెంబరు ఒకటో తేదీన హైదరాబాదులో జరిగే మాల మహా నాడు మీటింగ్ కు వేలాది మంది తరలి రావాలని ఇండియన్ మాల లాయర్ల యూనియన్ నాయకులు, హైకోర్ట్ న్యాయవాది పల్లా రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మిట్టపల్లి గ్రామంలో మాలల మీటింగ్ లో జిల్లా నుండి టీం, ఐఎంఎల్ ఏ పల్లా రాజశేఖర్, జంగం లక్ష్మణ్ రావు, మర్రి ప్రకాష్, సాల్మన్ రాజ్ తదితరులతో గ్రామస్తులు యువత సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులతో లాయర్ మర్రి ప్రకాశ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవ సభను వేలాదిగా తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమం ఉబ్బన కృష్ణ(పవన్), తుమ్మకొమ్మ శ్రీనివాసరావు (దత్తు), బూరుగు నాగేష్, కనపర్తి యాకోబు, పానెం పుల్లయ్య, దేవరాజు, కొండ బసవయ్య, యూత్ సభ్యులు జినుగు నరసింహారావు, పోతురాజు లాలయ్య, జల్ది కృష్ణబాబు, కందుల గోపాల్‌రావు, జినుగు రవితేజ, జిల్ది నిఖిల్, అంబటిపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆక్యూపంక్చర్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**కొత్తగూడెం, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

ఆక్యుపంచర్ తెరపిని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆకుపంచర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆక్యుపంచర్ తెరపిస్ట్, తెలంగాణ ఆకుపంచర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ హెచ్ఆర్. జి. సుగుణారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 ఆదివారం, హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, గౌరవ అతిథులుగా కే లక్ష్మణ్(ఎంపీ రాజ్యసభ), గణేష్ (ఎమ్మెల్యే కంటోన్మెంట్), డాక్టర్ జయప్రకాష్ నారాయణ లోక్సత్తా పార్టీ ఫౌండర్, వకులాభరణం కృష్ణమోహన్ బీసీ కమిషన్ చైర్మన్, ఫిరోజ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు, కప్పర ప్రసాద్ బిజెపి నాయకులు, బైక్ రైడర్ హారిక మోహన్, ఆత్మీయ అతిథులుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆకుపంచర్ వైద్యులు డాక్టర్స్ పి.బి లోహియా, రమణ కపూర్, తాప రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నేలపట్ల సుధీర్, పిఎస్ సాగర్, కోశాధికారి జి.సుభాష్, ప్రముఖ ఆక్యుపంచర్ తెరపిస్టులు రాష్ట్ర నాయకులు త్రివిక్రమ్, సుధాకర్, అనిల్ కుమార్, రవీందర్ సంఘాల, సత్యం, సుధాకర్, అరుంధతి, అనిరుద్ధలు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్యూ పంచర్, ఆకు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అధిక సంఖ్యలోపాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి బ్రేక్??

### హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన భూక్యా సాయి కిరణ్

**కొత్తగూడెం, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)ను ఏర్పాటు చేస్తున్నట్టు జీ.ఓ.177 ద్వారా ప్రభుత్వం కుడాకు ఆమోదం తెలపడంతో కుడా ఏర్పాటు అయితే గిరిజనులకు అన్యాయం జరుగుతుందని భూక్యా సాయి కిరణ్ తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 32733/2024 ద్వారా సీనియర్ న్యాయవాది శ్రీ.జి.రవిచంద్ర శేఖర్ పిటిషన్ దాఖలు చేయగా నేడు హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్,పిటిషనర్ తరపున రవిచంద్ర శేఖర్,ప్రభుత్వం తరుపున గవర్నమెంట్ ప్లీడరు వాదనలు విన్న ధర్మాసనం సదరు గవర్నమెంట్ ప్లీడరును కౌంటర్ ద్వారా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ కేసును 12-12-2024కు వాయిదా వేసిందని సాయి తెలిపారు.కుడా ఏర్పాటుతో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుడా వల్ల గ్రామీణ ప్రాంతాల వారు, ముఖ్యంగా గిరిజనులు హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కుడా ఏర్పాటుతో జాతీయ ఉపాధి హామీ పథకం వారికి గొడ్డలి పెట్టులా మారే ప్రమాదం ఉందన్నారు.

# ఇంటర్న్ షిప్ పేరుతో అక్రమంగా ఫీజులు వసూళ్లు

- ఒక్కో పేద విద్యార్థి తల్లిదండ్రుల నుండి రూ.24వేలు వసూలు
- పులిపాటి విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన



**కొత్తగూడెం, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని పులిపాటి నర్సింగ్ కళాశాలలో వసూళ్లు చేస్తున్న అక్రమ ఫీజులను ఆపాలని, ఇంటర్న్ షిప్ పేరుతో పేద విద్యార్థుల నుండి వసూళ్లు చేసిన 24 వేల రూపాయలు తిరిగి ఇవ్వాలని కోరుతూ కళాశాల ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ పులిపాటి నర్సింగ్ కళాశాలలో ఇంటర్న్ షిప్, కండోనేషన్ ఫీజు పేరుతో అక్రమంగా ఒక్కో పేద విద్యార్థి తల్లిదండ్రుల నుండి 24 వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. పరీక్ష ఫీజులు ఇంటర్మీడియట్ బోర్డు, పారామెడికల్ బోర్డు నిర్ణయించిన ఫీజులకు అదనంగా వసూళ్లు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్, పారామెడికల్ బోర్డుల కళాశాలలు ఒకే కళాశాలలో నిర్వహిస్తున్నారని అన్నారు. కళాశాలలో అర్హులైన సిబ్బంది లేరనీ, ల్యాబ్, ఫైర్ సేఫ్టీ లేవనీ అన్నారు. కేవలం ఫీజుల కొరకే కళాశాలను నిర్వహిస్తున్నారని అన్నారు.తక్షణమే కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తల్లిదండ్రులెవరూ ఇంటర్న్ షిప్ ఫీజులు,అదనపు పరీక్ష ఫీజులు చెల్లించొద్దని సూచించారు. వసూళ్లు చేసిన అక్రమ ఫీజులు విద్యార్థులకు తిరిగి ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా నాయకులు పి.పవన్, ఎండీ నాహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఐదు పంచాయతీల పంచాయితీ తేలేది ఎన్నడు!!??

- ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా తెగని పంచాయితీ
- బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షునిగా కొండ చరణ్ నియామకం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాచలం, డిసెంబర్22(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీల సమస్య పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ నగర్ కాలనీ లో పర్యటించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని భద్రాచలం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా విలీన పంచాయితీల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపు చేసేందుకు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కరకట్ట దగ్గర గోదావరి ఒడ్డున చెత్తను డంపు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.తెలంగాణ ప్రాంతం కోసం ఎట్టపాకలో ఏర్పాటుచేసిన జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో ఈ ప్రాంత వాసులకు పాలిటెక్నిక్ చదువు దూరమైందన్నారు.

ఈ ఐదు మండలాల సమస్య పరిష్కారం అయితే తప్ప భద్రాచలం అభివృద్ధి సాధ్యమయ్యేలా లేదని,భద్రాద్రి దేవాలయానికి చెందిన 900 ఎకరాల భూములు ఆంధ్రలో కలవడంతో అభివృద్ధి కుంటుపడింద న్నారు. భద్రాచలంలో విస్తీర్ణం లేకపోవడంతో ఇండ్లలోని చెత్తను కూడా బయట వేసుకోలేని సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వాలకు భద్రాచలం గుర్తుకు వస్తుందని వరదల సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు.వరద ముంపు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కరకట్ట ఎత్తును పెంచాలని, దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం ఆలయానికి 11 ఏళ్ళుగా కమిటీ నియమించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలయ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా కొండ చరణ్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్,జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,స్టాలిన్, వినోద్,కొప్పుల నారాయణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.